TGTEL/26/A4015

తెలంగాణ మంజీర

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 05 సోమవారం అక్టోబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 149 తెలుగువారి పత్రిక..... మీ కోసం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ మంజీరా

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

తెలంగాణ మంజీరా

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

98496 38320

తెలంగాణలో శ్వేత విప్లవానికి తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది

-సహకారంతోనే రైతుకు సమృద్ధి! -

రూ.400 కోట్లతో అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్.. - 18 నెలల్లో నిర్మాణం పూర్తి

-రైతులకు అదనపు ఆదాయం..-మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు-కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి

ఉద్ధవ్, రాజ్ ఠాక్రే నేతృత్వంలో

నిరసన

జ్ఞానేష్ కుమార్ రాజీనామా, 'సర్' రద్దుకు డిమాండ్

మహారాష్ట్ర అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

ముంబై: శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) చీఫ్ రాజ్ ఠాక్రే సంయుక్తంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.

మిగతా 2 లో

సీఈసీపై వత్తిడి చేసిన ప్రధాని రాజీనామా చేయాలి

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖరే డిమాండ్

న్యూఢిల్లీ:అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖరే ఆరోపించారు. ఆయన్ను వెంటనే తొలగించాలని అన్నారు. ఎన్నికల అధికారిపై వత్తిడి తెచ్చిన ప్రధాని మోదీ కూడా నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కూడా ఖర్గే డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా సవరణ పేరుతో జరిగిన అక్రమాలపై పార్లమెంట్‌తో పాటు వీధుల్లోనూ ఆందోళన చేపట్టనున్నట్లు ఖర్గే తెలిపారు.

2 లో

ఇండియా కూటమిలోకి విజయ్ టీవీకే..

చారిత్రక దినమన్న కాంగ్రెస్

- బీజేపీ వ్యతిరేక కూటమి మరింత బలపడిందన్న మాణికం టాగోర్
- ఎన్నికల కమిషన్ చీఫ్‌కు వ్యతిరేకంగా నిరసనలకు కూటమి నిర్ణయం
- అక్టోబర్ 13 నుంచి 15 వరకు ఆందోళనలకు పిలుపు

తమిళనాడు అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ ప్రతిపక్షాల ఇండియా కూటమిలో చేరింది.

మిగతా 2 లో

ఈ ఏడాది 70 వేల మంది భారతీయులకు

రష్యాలో ఉద్యోగాలు

భారతీయులకు రష్యాలో భారీగా ఉద్యోగాలు.. 70,000 మందికి అవకాశం!

అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయి. ఈ ఏడాది సుమారు 70,000 మంది నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికులకు తమ దేశంలో ఉపాధి కల్పిం చేందుకు రష్యా అంగీకరించింది. ముఖ్యంగా నిర్మాణ, లాజిస్టిక్స్ రంగాల్లో ఈ నియామకాలు జరగనున్నాయి. ఈ కీలక విషయాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్వయంగా వెల్లడించారు. పార్ల మెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశం లో ఆయన ఈ వివరాలు తెలిపారు.భారత్-రష్యా సంబంధాలపై జరిగిన ఈ సమావేశానికి జైశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. వాణిజ్యం, పెట్టు బడులు, ఇంధనం, కనెక్టివిటీ, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలు వంటి పలు అంశాల్లో ఇరు దేశాలు కలిసి పనిచేస్తు న్నాయని వివరించారు.ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత సమతుల్యంగా విస్తరించాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయని, ఇందులో భాగంగా ఏడు కీలక రంగాల్లో రష్యాకు భారత ఎగుమతులు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఆటోమొబైల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు, ఇంజినీరింగ్ వస్తువులు, రసాయనాలు,

మిగతా 2 లో

- నిర్మాణ, లాజిస్టిక్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం
- రష్యాతో వాణిజ్యం పెంపునకు భారత్ ప్రయత్నాలు
- చెన్నై-వ్లాదివోస్టాక్ కారిడార్‌పై కీలక చర్చలు
- రష్యా సైన్యంలో చిక్కుకున్న 140 మంది భారతీయుల విడుదల



విమానాన్ని కూల్చేయాలనుకున్నా

ఫ్లైదుబాయ్ కోపైలట్ వాంగ్మూలం

ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేయాలన్నది తన ప్లానేనన్న కోపైలట్

విచారణలో నేరాన్ని అంగీకరించిన హమామ్ అల్-హమామీ

కెప్టెన్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి దాడి చేశానని వెల్లడి

హమామ్ సోషల్ మీడియాలో వేలకొద్దీ ఉగ్రవాద పోస్టుల గుర్తింపు

ఈ కుట్ర వెనుక ఉగ్రసంస్థల హస్తంపై ఇజ్రాయెల్, సౌదీ ఏజెన్సీల దర్యాప్తు

తెలంగాణ అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం కేసులో నిందితుడైన కోపైలట్ హమామ్ అల్-హమామీ విచారణలో సంచలన విషయాలు వెల్లడించాడు.

తెలంగాణలో సీనియర్ సిటిజన్లకు

ఉచిత బస్ పాసులు!

పరిశీలిస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

మహిళల మాదిరిగానే వృద్ధులకూ ఈ సౌకర్యం కల్పించేందుకు కసరత్తు

త్వరలోనే అమలు చేస్తామన్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

అర్హతలు, విధివిధానాలు ఖరారుపై దృష్టి

ప్రస్తుతం రాష్ట్రంలో 48 లక్షల మంది వృద్ధులు ఉన్నట్లు అంచనా

మిగతా 2 లో

బ్యాలెట్‌తో ఎన్నికలకు రండి

బండి సంజయ్

హైదరాబాద్ అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

తెలంగాణ : ఈవీఎంలపై అనుమానంంటే, కాంగ్రెస్ సీఎంలు రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలకు రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపు ఈవీఎంల వల్లేనా అని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం, ఈవీఎంలపై కాంగ్రెస్ నిరాధార ఆరోపణలు చేస్తోందని, దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను బీజేపీతో ముడిపెట్టడాన్ని తప్పుబట్టారు.

కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు

అన్యాయం చేస్తున్నారు

- రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు: కవిత
- రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్
- రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మిగతా 2 లో

జైరాం.. మీరింత తొందరపడతారని

నేను అనుకోలేదు

- జైరాం రమేశ్ పోస్టుపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం
- ఏపీ సభలో కనిపించింది ప్రజల ఉత్సాహమేనని స్పష్టీకరణ
- అది ప్రజాగ్రహమంటూ జైరాం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- కాంగ్రెస్ నేతపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తీవ్ర అభ్యంతరం
- అన్నమయ్య జిల్లా సభ ఘటనపై సోషల్ మీడియాలో మాటల యుద్ధం

తెలంగాణలో శ్వేత విప్లవానికి తూప్రాన్ డెయిరీ ప్లాంట్ నాంది

తెలంగాణ మంజీరా మెదక్ జిల్లా ప్రతినిధి

సహకార వ్యవస్థతోనే రైతుల ఆర్థిక అభ్యున్నతి సాధ్యమని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు తెలంగాణలో శ్వేత విప్లవం 2.0ను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో సుమారు రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న అమూల్ అత్యాధునిక డెయిరీ ప్లాంట్‌కు భూమిపూజ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ కేవలం పారిశ్రామిక ప్రాజెక్టు మాత్రమే కాదని, తెలంగాణ పాడి రైతుల ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాబోయే 18 నెలల్లో ప్లాంట్ నిర్మాణం పూర్తిచేసి, స్థానిక మహిళలు, యువతకు ఉపాధి కల్పించడంతోపాటు పాడి రైతులకు అదనపు ఆదాయం సమకూర్చడమే లక్ష్యమన్నారు.

రైతు ఉత్పత్తులకు విలువ జోడింపే లక్ష్యం

రైతులు ఉత్పత్తి చేసిన పాలకు సరైన మార్కెటింగ్ సదుపాయాలు లేకపోవడం, నిల్వ, ప్రాసెసింగ్, బ్రాండింగ్ సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ఆశించిన ఆదాయం పొందలేకపోతున్నారని కిషన్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ డెయిరీ ద్వారా పరిసర ప్రాంతాల రైతుల నుంచి పాలు సేకరించి ఇక్కడే ప్రాసెసింగ్ చేయడంతోపాటు పాలు, పెరుగు, మజ్జిగ, లస్సీ, పన్నీర్, ఐస్‌క్రీమ్, నెయ్యి వంటి ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల పాలకు విలువ జోడింపుతో రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వ్యవసాయం అంటే వరి, పత్తి, మిర్చి పంటలే కాకుండా భూమి ఉన్నా లేకపోయినా పశుపోషణ ద్వారా జీవనోపాధి పొందవచ్చన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పాడి పరిశ్రమ అదనపు ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు.

సహకారంతో దళారుల దోపిడీకి అడ్డుకట్ట

రైతులంతా విడివిడిగా కాకుండా సహకార సంఘాలుగా ఏర్పడి సమష్టిగా పనిచేస్తే బలమైన ఆర్థిక శక్తిగా ఎదగవచ్చని కిషన్‌రెడ్డి అన్నారు. సహకార సంఘాల్లో రాజకీయ జోక్యం పెరగడంతో అవి నిర్వీర్యమయ్యాయని, వాటిని తిరిగి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులే సహకార వ్యవస్థలో భాగస్వాములైతే దళారుల దోపిడీ, అవినీతి, రాజకీయ నాయకుల పెత్తనం తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. సహకార సంఘాల ద్వారా వచ్చే ఆదాయం గ్రామాల్లోనే వినియోగమై స్థానిక ఉపాధి, ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని వివరించారు.
సహకార ఉద్యమం కేవలం వ్యాపార నమూనా కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రజా ఉద్యమమని పేర్కొన్నారు. గుజరాత్, మహారాష్ట్ర తరహాలో తెలంగాణలోనూ సహకార వ్యవస్థను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

అమూల్ విజయమే రైతుల విజయం

సహకార వ్యవస్థతో ఎలాంటి మార్పు సాధ్యమో సాబర్ డెయిరీ ప్రయాణమే నిదర్శనమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 1964లో 19 సహకార సంఘాలతో రోజుకు 5,100 లీటర్ల పాల సేకరణతో ప్రారంభమైన సాబర్ డెయిరీ నేడు రోజుకు సుమారు 50 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్ స్థాయికి చేరిందన్నారు. సుమారు 50 వేల మంది పాల ఉత్పత్తిదారులు ఇందులో భాగస్వాములుగా ఉన్నారని, 2025-26లో రూ.10,500 కోట్ల వార్షిక టర్నోవర్

సాధించిందని తెలిపారు.
అమూల్ సహకార నెట్‌వర్క్ ద్వారా ఏటా సుమారు 25 లక్షల మెట్రిక్ టన్నుల పశువుల దాణాను రైతులకు అందిస్తున్నారని, పశువైద్య సేవలను రైతుల ఇళ్ల వద్దకే తీసుకెళ్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా సుమారు 30 లక్షల రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా అమూల్ ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని, 50కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అమూల్ సాధిస్తున్న గుర్తింపు భారత రైతుల విజయానికి నిదర్శనమన్నారు.

2029 నాటికి 75 వేల కొత్త సంఘాలు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకార శాఖను ఏర్పాటు చేసి సహకార రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యమిచ్చారని కిషన్‌రెడ్డి అన్నారు. శ్వేత విప్లవం 2.0లో భాగంగా 2029 నాటికి దేశవ్యాప్తంగా 75 వేల కొత్త పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణలోనూ 1,525 కొత్త సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.
మహిళా సంఘాలు, పాడి రైతులు సహకార సంఘాలుగా ఏర్పడి పశుపోషణను విస్తరించాలని సూచించారు. మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా లభించే రూ.20 లక్షల వరకు రుణాలను సద్వినియోగం చేసుకొని పశువులను కొనుగోలు చేయడం, పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.
రైతు బలపడితే దేశం బలపడుతుంది. ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్ నిలిచిందని, ప్రపంచ పాల ఉత్పత్తిలో దాదాపు నాలుగో వంతు వాటా భారత్‌దేనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హరిత విప్లవం వ్యవసాయ రంగానికి, నీలి విప్లవం మత్స్య రంగానికి కొత్త శక్తినిచ్చినట్లే శ్వేత విప్లవం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో సహకార రంగం కీలక స్తంభంగా నిలవాలన్నదే లక్ష్యమని తెలిపారు. శ్వేత విప్లవం 2.0 ద్వారా రైతులకు అదనపు ఆదాయం, యువతకు ఉపాధి, మహిళలకు ఆర్థిక స్వావలంబన, గ్రామాలకు ఆర్థిక పరిపుష్టి చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ పాడి రైతులు సహకార ఉద్యమంలో భాగస్వాములై రాష్ట్రాన్ని శ్వేత విప్లవంలో ముందంజలో నిలపాలని పిలుపునిచ్చారు. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది.. గ్రామం బలపడితే తెలంగాణ, దేశం బలపడతాయి అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.
మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ఈ ప్లాంట్ వల్ల సీఎం బ్రేక్ఫాస్ట్ పథకం కింద నాణ్యమైన పాలు పాఠశాల విద్యార్థులకు అందచేయవచ్చని , రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మందికి నాణ్యమైన పాలు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అందిస్తున్న వివరించారు . మెట్రో కార్యక్రమాల్లో కేంద్రం నుంచి శాఖ సహాయ సహకారాలు అందించాలని మంత్రి కిషన్ రెడ్డి నీ కోరారు. అమూల్ ప్లాంటును చెన్నూరులో ఏర్పాటు చేయాలని , చెన్నూరు పరిసర ప్రాంతాలతో పాటు మహారాష్ట్రలో కూడా మంచి మార్కెటింగ్ ఉంటుందని తెలిపారు.
ఐటి శాఖామంత్రి దుద్దెల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల వెన్నెముక పాల డైరీ అన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అనేక పరిశ్రమలను ప్రోత్సహిస్తుందన్నారు. అమూల్ ప్లాంట్ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు గ్రామీణ రైతుల ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని తెలిపారు.
మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ...విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపం మెదక్ జిల్లా అన్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితులు మారుతున్న కాలానికి అనుగుణంగా మెదక్ పార్లమెంట్ నియోజక వర్గంలో రైతన్నలకు కష్టం కావద్దని నేను పుట్టిన ఈ గడ్డలో రైతన్నలకు గల్లి నుంచి ఢిల్లీ దాకా రైతులకు ఏదో చేయాలని దృఢ సంకల్పంతో ఢిల్లీలో అమూల్ ప్రతినిధులను సంప్రదించామని తెలిపారు. ఎవరు ఆకలితో వస్తే వారి ఆకలి తీర్చే దే మెదక్ అని, మెతుకు సీమ అని అన్నారు. మెతుకు సీమలో రైతులు బాగుండాలని, రైతులకు అదనపు ఆదాయం చేకూరాలని ఆమూలు కంపెనీ ప్రతినిధులను అమిత్ షా గారిని కలిసిన సందర్భంలో

ఆముల్ ఇండస్ట్రీ తూప్రాన్ లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రుల కిషన్ రెడ్డి గారి, మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీ గడ్డం వి వెంకటస్వామి గారు శ్రీధర్ బాబు గారు ఇతర మంత్రుల సహాయ సహకారాలు ఎంతో తోడ్పాటుఅందించారని తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను మెదక్ జిల్లాకు పరిచయం చేయాలని తూప్రాన్ లో అముల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతన్న తన దినసరి ఖర్చులకు ఎవరి మీద ఆధారపడకుండా పాడి పరిశ్రమను నమ్ముకున్నట్లయితే తప్పనిసరిగా దినదినాభి వృద్ధి చెందవచ్చు అని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సాబర్ డైరీ చైర్మన్ శ్యామ్ లాల్ జి పటేల్, కోపరేటివ్ కమిషనర్ రాహుల్ రాజ్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాళ్లకు ఓటేస్తే మహిళలను కించపర్చే వారికి మద్దతిచ్చినట్టే : తమిళనాడు సీఎం

తమిళనాడు అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

టీవీకే ఎమ్మెల్యే అభ్యర్థి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ పై తమిళనాడు సీఎం (ఖుఎఅశ్రీ జవీ) జోసెఫ్ విజయ్ మరోసారి ఆగ్రహం వ్యక్తంచేశారు. త్వరలో ఉప ఎన్నికలు జరగనున్న ధారాపురం నియోజకవర్గ ఎన్నికల ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తమ పార్టీ అభ్యర్థి సత్యభామ కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సత్యభామపై స్టాలిన్ చేసిన కామెంట్ల గురించి సీఎం విజయ్ ప్రస్తావించారు. ఒక మహిళను కించపర్చేలా స్టాలిన్ మాట్లాడారని విమర్శించారు. డీఎంకే, దాని మిత్రపక్ష పార్టీలకు ఓటు వేయడమంటే మహిళలను అవమానించే వారికి మద్దతు ఇవ్వడమేనని అన్నారు. ఈ విషయం తాను ముందే చెప్పానని తెలిపారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే తాను ఆ మాట అనలేదని, మొన్న ఏం జరిగిందో ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు. మా సోదరి సత్యభామ గురించి స్టాలిన్ నీచమైన మాటలు మాట్లాడారని విమర్శించారు. ఆయనే కాదు ఆయన పార్టీకి చెందిన నేతలందరు కూడా ఆయన లాగే బహిరంగ వేదికలపై మహిళల గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తన గురించి ఏం మాట్లాడిన భర్తిస్తానని, కానీ మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోనని హెచ్చరించారు.

భారత్ గ్యాస్ వినియోగదారులకు వడ్డీ లేని మైక్రో లోన్!

అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

గ్యాస్ సిలిండర్ రీఫిల్ కోసం పూర్తి డబ్బులు లేని భారత్ గ్యాస్ వినియోగదారులకు భారత్ పెట్రోలియం (బిపిసిఎల్)శుభవార్త అందించింది. ‘ బయ్ నౌ, పే లేటర్ (బిఎన్‌పిఎల్) విధానంలో రూ. 600 వరకు వడ్డీ లేని మైక్రో లోన్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చింది. ఈ మొత్తాన్ని వారానికి రూ. 100 చొప్పున 6 వారాల్లో తిరిగి చెల్లించవచ్చు. అర్హులైన వినియోగదారులు సమీపంలోని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌ను సంప్రదించి ఈ సదుపాయాన్ని పొందవచ్చు.

హనీట్రాప్.. పాకిస్తాన్‌కు రక్షణశాఖ సమాచారం అందజేత.. ఇండియన్ నేవీ ఉద్యోగి అరెస్టు

కోయంబత్తూరు అక్టోబర్ 04తెలంగాణ మంజీరా

హనీట్రాప్‌లో చిక్కుకుని.. భారత రక్షణ శాఖకు చెందిన సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్‌కు అందజేసిన ఇండియన్ నేవీ అధికారిని పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని కోయంబత్తూరులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన నేవీ అధికారి పేరు ప్రదీప్ ముఖర్జీ. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వాడు. విశాఖపట్నంలోని ఈస్టర్న్ నావల్ కమాండ్‌లో నావికుడిగా పని చేస్తున్నాడు. అతడు కోయంబత్తూరులోని ఐఎన్ఎస్ అగ్రానిలో ఒక కోర్సుకు సంబంధించి శిక్షణ తీసుకుంటుండగా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బెంగాల్‌కు చెందిన ప్రదీప్ 2014లో ఇండియన్ నేవీకి ఎంపికయ్యాడు. కొన్ని నెలలుగా అతడు హనీట్రాప్‌లో చిక్కుకున్నాడు. పాకిస్తాన్‌కు చెందిన ఒక మహిళతో సోషల్ మీడియాలో పరిచయం ఏర్పడింది. ఆ మహిళ పాకిస్తాన్ రహస్య ఏజెంట్. ఆమెతో పరిచయం ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటిగా భారత నేవీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఆమెకు చేరవేస్తూ వచ్చాడు. నౌకల కదలికలు, నౌకల వివరాలు, వాటి పనితీరు, కార్యనిర్వహణ వంటి అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాడు. కొంతకాలంగా అతడి కదలికలపై ఏపీ పోలీసులకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ (సీఐ) నిఘా పెట్టింది. ఈ విభాగం తీవ్రవాదంతోపాటు సరిహద్దులో ఉగ్రవాదం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తుంది. అతడి గురించి తగిన సమాచారం అందడంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఇంతకుముందు లాన్స్ నాయక్ ఆదర్శ్ కుమార్ అనే ఇండియన్ నేవీ అధికారి కూడా ఇలాగే అరెస్టైన సంగతి తెలిసిందే. అతడు కూడా భారత నేవీకి సంబంధించిన సమాచారాన్ని పాకిస్తాన్ ఐఎస్ఐకి అందించడంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ ఏడాది 70 వేల మంది భారతీయులకు రష్యాలో ఉద్యోగాలు

టెక్స్‌టైల్స్ రంగాల్లో ఈ అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇంధన సహకారంపై మాట్లాడుతూ.. బహుళ వనరుల నుంచి ఇంధన సరఫరాలను కొనసాగించడం ద్వారా భారత వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని జైశంకర్ స్పష్టం చేశారు. చెన్నై-వ్లాదివోస్టాక్ కారిడార్, అంతర్జాతీయ నార్త్-సౌత్ ట్రాన్స్‌పోర్ట్ కారిడార్, నార్తర్న్ సీ రూట్ వంటి కనెక్టివిటీ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. భారత్-యురేషియన్ ఎకనామిక్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునే అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. ఇదే సమయంలో ఉక్రెయిన్ సంక్షోభంపై భారత్ దౌత్యపరమైన ప్రయత్నాలను జైశంకర్ కమిటీకి వివరించారు. చర్చలు, శాంతియుత పరిష్కారానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతిస్తుందని పునరుద్ఘాటించారు. రష్యా సైన్యంలో సహాయక విధుల పేరుతో చిక్కుకున్న భారతీయ పౌరుల విడుదల కోసం చేస్తున్న ప్రయత్నాలను కూడా ఆయన సభ్యులకు తెలియజేశారు. ఇప్పటివరకు సుమారు 140 మందిని సురక్షితంగా విడిపించామని, మరో 55 మంది ఆచూకీ కోసం రష్యా అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు.

ఇండియా కూటమిలోకి విజయ్ టీవీకే.. చారిత్రక దినమన్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ఈ విషయాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టీఎన్‌సీసీ) అధ్యక్షుడు బి.మాణికం టాగోర్ శనివారం అధికారికంగా ప్రకటించారు. చెన్నైలోని టీఎన్‌సీసీ కార్యాలయంలో జరిగిన బహుళ పార్టీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి టీవీకే తరఫున మంత్రులు ఆధవ్ అర్జున, ఎన్.మేరీ విల్సన్ హాజరయ్యారు. టీవీకే చేరికను ‘చారిత్రక దినం’గా అభివర్ణించిన మాణికం టాగోర్, ఈ పరిణామంతో తమిళనాడులో బీజేపీ వ్యతిరేక కూటమి మరింత బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ భేటీలో కాంగ్రెస్, టీవీకేతో పాటు సీపీఎం, సీపీఐ, వీసీకే, ఎండీఎంకే, ఐయూఎంఎల్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మరో కీలక నిర్ణయం కూడా తీసుకున్నారు. ఓటర్ల జాబితా సవరణ అంశంపై ఎన్నికల కమిషన్ చీఫ్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టాలని కూటమి నిర్ణయించింది. ఇందులో భాగంగా అక్టోబర్ 13, 14 తేదీల్లో జిల్లా స్థాయి ప్రదర్శనలు, అక్టోబర్ 15న చెన్నైలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. ఇండియా కూటమిలో తమ పార్టీ అధికారికంగా చేరినట్లు టీవీకే మంత్రి ఆధవ్ అర్జున సైతం ధ్రువీకరించారు. అయితే, దీనిపై పార్టీ అధినేత, ముఖ్యమంత్రి విజయ్ నుంచి నేరుగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

సీఈసీపై వత్తిడి చేసిన ప్రధాని రాజీనామా చేయాలి

సీడబ్ల్యూసీ మీటింగ్‌లో ఖర్గే మొత్తం అయిదు డిమాండ్లను లేవనెత్తారు. ఎలక్టోరల్ రోల్స్ కోసం జరిగిన డేటా మార్పులను, డిలీట్ అయిన ఓటర్ల మరోసారి అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. ఎలక్టోరల్ రోల్స్‌కు చెందిన ఫార్మాట్‌ను సరళమైన రీతిలో అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని ఖర్గే కోరారు.

ఉద్ధవ్, రాజ్ ఠాక్రే నేతృత్వంలో నిరసన

మొదటి పేజీ తరువాయి

ఓటరు జాబితాల ప్రత్యేక విస్తృత పునఃసమీక్ష (సర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం ‘విరాట్ గర్జన మోర్చా’ పేరుతో దక్షిణ ముంబైలోని మెట్రో సినిమా వద్ద ప్రారంభమైన భారీ నిరసన ర్యాలీ, బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వద్ద ముగిసింది. ఆ తర్వాత అక్కడ జరిగిన బహిరంగ సభలో ఠాక్రే సోదరులు ప్రసంగించారు. కాగా, 2024 లోక్‌సభ ఎన్నికలు, ఆ తర్వాత అదే ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల మధ్య ఉన్న ఆరు నెలల వ్యవధిలో మహారాష్ట్రలో మొత్తం ఓటర్ల సంఖ్య 40 లక్షల నుంచి 60 లక్షల వరకు ఎలా పెరిగిందని రాజ్ ఠాక్రే ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లకు బదులుగా బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ నిర్వహించాలని ఆయన కోరారు. ‘ఈ రెండు చర్యలు చేపడితే వాస్తవ పరిస్థితి స్పష్టమవుతుంది’ అని అన్నారు. మరోవైపు ఒక నియంతను కూలదోయడానికే ఈ నిరసన చేపట్టినట్లు ఉద్ధవ్ ఠాక్రే తెలిపారు. ‘సర్’ ప్రక్రియలో భాగంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని ఆయన ఆరోపించారు. తమ ఓటు హక్కు కోసం ప్రజలు సుప్రీంకోర్టును ఆశ్రయించారని చెప్పారు. దేశమంతా ఇప్పుడు ‘ఓటు దొంగలకు’ వ్యతిరేకంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ నేపథ్యంలో ‘సర్’ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను ‘పక్షపాత ధోరణిలో’ నియమించారని ఉద్ధవ్ ఠాక్రే విమర్శించారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీకి పరిపాలనకు మధ్య పొంతన లేదని ఆరోపించారు. ‘బీజేపీ పరిపాలనను నడపలేదు. వారు ప్రభుత్వాన్ని నడిపే విధానం పరిపాలన కాదు, అది ప్రతీకారం’ అని అన్నారు.

విమానాన్ని కూల్చేయాలనుకున్నా

మొదటి పేజీ తరువాయి

ఉద్దేశపూర్వకంగానే విమానాన్ని కూల్చివేయాలని ప్రయత్నించానని అంగీకరించాడు. చావంటే తనకు ఏమాత్రం భయం లేదని దర్యాప్తు అధికారులతో స్పష్టం చేశాడు. ఇజ్రాయెల్‌కు వెళు_న్న ఎఫ్ జెడ్ 1073 విమానంలో పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ఉద్దేశపూర్వకంగానే దారి మళ్లించి, ఆ తర్వాత తన పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు హమామ్ ఒప్పుకున్నాడు. ప్రార్థన చేసుకుంటానని చెప్పి కెప్టెన్ దృష్టి మరల్చి, విమానంలోని గొడ్డలితో (ఎతీఖంష్ట్ర ఖఇవ) దాడికి యత్నించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటనపై ఇజ్రాయెల్, సౌదీ అరేబియా దర్యాప్తు బృందాలు లోతుగా విచారణ జరుపుతున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో గానీ, ఇరాన్‌తో గానీ ఏమైనా సంబంధాలున్నాయా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. హమామ్ యూఏఈలో జన్మించాడు. అతడి తండ్రి ఒమన్‌కు, తల్లి సిరియాకు చెందినవారు. ఫ్లైదుబాయ్‌లో చేరడానికి ముందు అతను ఒమన్, సిరియా, మొరాకోలలో నివసించాడు. సిరియాలో ఎక్కువ కాలం నివసించినందున, అక్కడి సుదీర్ఘ అంతర్యుద్ధం సమయంలో అతను ఉగ్రవాదం వైపు ఆకర్షితుడై (రాడికలైజ్) ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అతని సోషల్ మీడియా ఖాతాల్లో వేలకొద్దీ ఉగ్రవాద సంబంధిత పోస్టులు, సందేశాలను అధికారులు గుర్తించారు. అయితే, ఈ కుట్ర వెనుక ఇంకెవరైనా ఉన్నారా అన్న విషయాన్ని మాత్రం అతను ఇంకా వెల్లడించలేదు. కేసులో విచారణ కొనసాగుతోంది.

ఇక ఆటోల వంతు.. కామన్ పాస్‌పై సర్కార్ కీలక ప్రకటన!

మొదటి పేజీ తరువాయి

బేగంపేట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు మెట్రోలో, అక్కడి నుంచి సచివాలయం వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ.. సాధారణ ప్రయాణికులతో ముచ్చటించారు. పాస్ వినియోగం, సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. “ప్రజలకు సులభమైన, సౌకర్యవంతమైన రవాణా అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ఒకే కార్డుతో అన్ని రకాల ప్రజా రవాణా సేవలను పొందేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. భవిష్యత్తులో ఆటోలు, ఇతర రవాణా సాధనాలను కూడా ఈ కామన్ పాస్‌తో అనుసంధానిస్తాం” అని స్పష్టం చేశారు.

ధరలపై సమీక్షిస్తాం: మంత్రి పొన్నం

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రజా రవాణాను ప్రోత్సహించడమే మార్గమన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోజువారీ పాస్ (రూ.400), నెలవారీ పాస్ (రూ.8,500) ధరలపై ప్రయాణికుల నుంచి వస్తున్న స్పందనను నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా నెలవారీ పాస్ ధర అధికంగా ఉందన్న అభిప్రాయాలపై ఆయన స్పందిస్తూ.. “ప్రయాణికుల నుంచి వచ్చే సూచనలు, సలహాలను స్వీకరించి, వారి స్పందన ఆధారంగా పాస్ ధరలపై తప్పకుండా సమీక్ష జరుపుతాం” అని హామీ ఇచ్చారు. రోజూ పరిమిత దూరం ప్రయాణించే తమకు నెలవారీ పాస్ ధర చాలా భారంగా ఉందని, ప్రస్తుతం అవుతున్న ఖర్చు కంటే ఇది రెట్టింపుగా ఉందని కొందరు ప్రయాణికులు మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు.

అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాపన చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమం ఆదివారం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నాయకత్వంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఆదేశాల మేరకు లక్ష మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ నాయకత్వంలో రాజంపేట 15వ వార్డులో రేషన్ షాప్ నంబర్ 34గు లో డీలర్ టేకుల భూపాల్ షాపులో కౌన్సిలర్ ధన్నారం సుస్మిత ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. 34 రేషన్ షాప్ లో 816 మంది లబ్ధిదారులకు స్మార్ట్రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ కంబాలపల్లి శ్రీనివాస్ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భవాని శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతాపరెడ్డి మాజీ కౌన్సిలర్ కసిని రాజు, తోట జగన్, మోహన్, మైనార్టీ నాయకులు స్టార్ మజీద్, టేకుల నర్సింగ్ రావు, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

చరిత్ర సాంప్రదాయం

బతుకమ్మ--దసరా ఉత్సవాల సన్నాహక సమావేశం -ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర చరిత్ర, సంప్రదాయం మనంఅందరు గర్వంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ల అధ్యక్షతన నిర్వహించిన బతుకమ్మ, దసరా ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పూర్వీకులు అందించినటువంటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఎలాంటి పండుగనైనా, పట్టణం ఎంతో విస్తరిస్తున్న, కొత్త కాలనీలో వస్తున్న... అందరూ ఐక్యమత్యంగా పండుగను జరుపుకునే ఉద్దేశంతో, ప్రతి పండుగకు రామాలయంలో ప్రజలందరి సమక్షంలో కూర్చొని తేదీలు ఖరారు చేసుకునే మహోన్నత సాంప్రదాయాన్ని పూర్వీకుల నుండి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. ఈ నెల18న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 20న దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే ఈ వేడుకల్లో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, ప్రముఖులు, కుల సంఘాల అధ్యక్షులు, కాలనీల అధ్యక్షులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ జగదంబ భవాని మాత బోగ్ బండార్ మహా పడిపూజ

మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండల పరిధిలోని మద్వార్ తండాలో మాజీ సర్పంచ్ రాజు నాయక్, భవాని మాత మాలాధారణ స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించిన జగదంబ భవాని మాత బోగ్ బండార్ మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వాముల ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి దయతో నియోజకవర్గంలో పాడిపంటలు సమృద్ధిగా పండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, సర్పంచులు వెంకటేశం, గణపతి, రాజు, సిద్దు, మాజీ సర్పంచులు రాజు నాయక్, దత్తు, రాములు, రవి, రవి నాయక్, మాజీ ఎంపీటీసీ సత్యన్న, నాయకులు లక్ష్మారెడ్డి, పండరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పూజారి రాములు, కారబరి హరిజ నాయక్, పాండు నాయక్, దశరథ్ తండా ప్రజలు, భక్తులు, స్వాములు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ముట్టరించిన రైతులు

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు ఇవ్వకపోవడంతో ట్రాన్స్ ఫార్మర్ లు కాలిపోవడం, రైతుల బోరు మోటర్లు కాలిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే తీరుకొని రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటును అందించాలని డిమాండ్ చేస్తూ కల్హేర్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ను రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. రైతులు ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మాకు నాణ్యమైన 24 గంటల కరెంటును తక్షణమే అందించి మా పంట పొలాలను కాపాడాలని తెలిపారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నత మనం కరెంటు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ఆర్టీసీ కాలనీ అధ్యక్ష, కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ఆర్టీసీ కాలనీ అధ్యక్ష, కార్యదర్శులుకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాలనీ వాసులు నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ కాలనీ ప్రజలు అధ్యక, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్టీసీ కాలనీ అధ్యక్షులుగా రమేశ్వర్ గౌడ్, ఉప అధ్యక్షులుగా ఎం.డి. యాదుల్ పాటిల్, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ రాజయ్యచారి, గౌరవ అధ్యక్షులుగా అన్వర్, పోచయ్య, కోశాధికారిగా క్రిష్ణ, సలహదారులుగా సిహెచ్.రాజన్న, మురళీ దర్ రెడ్డి, ఎం.మోహన్, ఎస్.రమేష్ కుమార్, డి.లక్ష్మణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన కాలనీ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ కాలనీలో ఏమైన సమస్యలుంటే దగ్గరుండి పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సంగారెడ్డి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డులో కౌన్సిలర్ వెంకటరమణ ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

రాజంపేట కాలనీలో చౌక దారుల స్మార్ట్ కార్డుల కౌన్సిలర్ వెంకటరమణ గారి కాలనీ చౌకదారుల 34 టేకుల భూపాల్ డీలర్ రేషన్ స్మార్ట్ కార్డు సుమారు 816 రాజంపేటకు మంజూరు చేయగా 14వ వార్డు కాలనీ ప్రజలకు స్మార్ట్ కార్డులు కౌన్సిలర్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటరమణ కాలనీ ప్రజలతో మాట్లాడుతూ మా కాలనీ ప్రజలకు గవర్నమెంట్ చేపట్టిన పథకాలను కాలనీలో ఉన్న ప్రజలందరికీ వర్తింపజేయడం నా ఉద్దేశమని ఎవరికైనా ప్రభుత్వం ఇచ్చే స్కీము లను సద్వియోగం చేసుకోవాలని కుటుంబాల స్వలంబన కోసం తమ వంతు కృషి చేస్తానని కాలనీ ప్రజలతో కౌన్సిలర్ వెంకటరమణ మాట్లాడడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఆనందరావు పాండు సాజిత్ ఆంజనేయులు రాము తదితర కాలనీ ప్రజలు స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

25వ వార్డులో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ

లబ్ధిదారులకు కార్డులు అందజేసిన కౌన్సిలర్ ఫైజ్ బావజీర్

సంగారెడ్డి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు నాల్సాబ్గడ్డలో కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ఫైజ్ ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చౌక ధరల దుకాణం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. 25వ వార్డుకు సంబంధించి సుమారు 700కు పైగా రేషన్ స్మార్ట్ కార్డులు మంజూరు కాగా, కాలనీ ప్రజలకు కౌన్సిలర్ ఫైజ్ బావజీర్ ఆధ్వర్యంలో కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాలనీలోని ప్రతి అర్హులైన కుటుంబానికి అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుటుంబాల స్వావలంబనకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్, యూత్ ప్రెసిడెంట్ అమీర్ షేక్, కోఆప్షన్ సభ్యుడు బబ్బు , రేషన్ డీలర్ హమీద్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖాజా, గౌస్, జుబేర్, మొయిజ్, మోయిన్, తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల లబ్ధిదారులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



పర్యాటకుల సందడి

గంగమ్మ తల్లకి పూజలు

బోర్టులో తిరుగుతూ సంబరాలు

వికారాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నియోజకవర్గంలోని ధారూర్, కోట్ పల్లి మండలాల్లో ప్రాజెక్టుకు పర్యాటకుల సందడి నెలకొంది. ముందుగా పర్యాటకులు గంగమ్మ తల్లకి పూజలు చేస్తూ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ప్రాజెక్టు వద్ద బోర్టులో తిరుగుతూ పర్యాటకులు సందడి చేస్తున్నారు. రోజు రోజుకు పర్యాటకుల తాకిడి నెలకొంది. పర్యాటక కేంద్రంగా మారింది

సునితమ్మ యోగా మంత్ర" యాప్ ఆవిష్కరణ

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

నర్సాపూర్ పట్టణంలో "సునితమ్మ యోగా మంత్ర యాప్ను మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాప్ రూపకల్పన ఉద్దేశ్యం, ప్రజలకు అందించే సేవలు, యోగా ద్వారా ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాల గురించి వివరించారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించు కుంటూ ప్రజలకు యోగా, ఆరోగ్యం, శారీరక, మానసిక శ్రేయస్సుపై ఉపయోగకరమైన సమాచారాన్ని అందించేందుకు ఈ యాప్ రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యోగా అభ్యాసకులు పాల్గొన్నారు. "సునితమ్మ యోగా మంత్ర" యాప్ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు ఉపయోగపడాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు.

నర్సాపూర్ డిపోలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ర్యాలీ

-బాణం గుర్తుకు ఓటేదాం... టిడబ్ల్యూయూను గెలిపిదాం-కాంగ్రెస్ డివిజన్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

నర్సాపూర్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సాపూర్ డిపో వద్ద తెలంగాణ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో భారీ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు మద్దతుగా నిలిచి, బాణం గుర్తుపై ఓటు వేసి టిడబ్ల్యూ యూను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సాపూర్ డిపోలోని ఆర్టీసీ కార్మికులకు ఆవుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఆర్.కే. రావు, శాఖయ్య, సంగమేశ్వర్, సౌజన్య, నర్సాపూర్ డిపో నాయకులు వెంకట్ గౌడ్, నాగరాజు, శేఖర్, ప్రేమ్, ఇస్మాయిల్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కండి

-వ్యాయామం మన జీవన విధానం కావాలి-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ తెలంగాణ మంజీరా

ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా శాఖ, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్‌ఏటీజీ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామానికి ప్రాధాన్యమివ్వాలని అన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు నడక, పరుగు, వ్యాయామం, యోగా, ధ్యానం లేదా తమకు ఇష్టమైన ఏదైనా క్రీడకు కేటాయించాలని సూచించారు. క్రీడలు, వ్యాయామం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. అన్ని వయసుల వారు ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

తొమ్మిది మందికి ఛాలెంజ్ విసరాలి

ఖేలో తెలంగాణ బంధన్‌లో భాగంగా 27 సెకన్ల వ్యాయామ రీల్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేసి, మరో తొమ్మిది మందిని ఈ ఛాలెంజ్‌కు ఆహ్వానించాలని కవ్వంపల్లి సూచించారు. ప్రజలంతా ఈ ఛాలెంజ్‌ను స్వీకరించి క్రీడలు, వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ క్రీడా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీలు, జిల్లా లైబ్రరీ చైర్మన్, కరీంనగర్ మేయర్ తదితరులు ఖేలో తెలంగాణ బంధన్ ఛాలెంజ్‌ను స్వీకరించి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా ఈ క్రీడా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

మానకొండూర్‌లో విస్తృతంగా కార్యక్రమాలు

మానకొండూర్ నియోజకవర్గంలో విద్యార్థులు, యువతను క్రీడల వైపు మరింతగా ఆకర్షించేలా ఖేలో తెలంగాణ బంధన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇందుకోసం స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడా సంఘాలు, స్థానిక యువజన సంఘాలను భాగస్వామ్యం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

వైన్‌షాపులు 9 గంటలకే బంద్..

బెల్ట్‌షాపులకు ప్రత్యేక అనుమతులున్నాయా?

అర్ధరాత్రి దాటినా మద్యం విక్రయాలపై గ్రామస్తుల ప్రశ్నలు

ఖానాపూర్ మండలం అక్టోబర్ 04,తెలంగాణ మంజీరా

మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేయాల్సి ఉండగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ గ్రామంలో అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా మద్యం అందు బాటు లోకి వస్తోందన్న ఫిర్యాదులు చర్చనీయాంశంగా మారాయి. వైన్‌షాపులు రాత్రి 9 గంటలకే మూసివేస్తున్న సమయంలో బెల్ట్‌షాపుల ద్వారా రాత్రి 12 గంటల తర్వాత, తెల్లవారుజాము వరకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. వైన్‌షాపులకు నిర్ణీత సమయం ఉన్నప్పుడు బెల్ట్‌షాపుల ద్వారా అంతకు మించి సమయాల్లో మద్యం విక్రయించేందుకు ఏమైనా ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? ఉంటే ఆ అనుమతులు ఎవరు ఇచ్చారు? పోలీసు అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు ఇలాంటి విక్రయాలకు అనుమతి ఇచ్చారా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అశోక్‌నగర్‌లోని ఓ కిరాణా దుకాణం వద్ద రాత్రి వేళల్లో తలుపులు తట్టి మద్యం తీసుకునే పరిస్థితి ఉందని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రి 12 గంటలు దాటిన తర్వాత కూడా మద్యం అందుబాటులోకి వస్తోందని, తెల్లవారుజాము వరకు విక్రయాలు కొనసాగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. వైన్‌షాపులు నిర్ణీత సమయానికి మూసివేస్తున్నప్పుడు బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయన్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉండటం వల్ల యువతపై ప్రభావం పడటంతో పాటు గ్రామంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పరిస్థితిలో మార్పు కనిపించలేదని కొందరు గ్రామస్తులు చెబుతున్నారు. బెల్ట్‌షాపులకు ప్రత్యేక అనుమతులు ఉన్నాయా? ఉంటే ఏ నిబంధనల ప్రకారం ఇచ్చారు? లేక అనుమతులు లేకుండానే అర్ధరాత్రి వరకు విక్రయాలు జరుగుతున్నాయా? అనే అంశాలపై పోలీసులు, ఎక్సైజ్ అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గిరిజన సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా:

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోతు తిరుపతి నాయక్

కరీంనగర్: తెలంగాణ మంజీరా

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గుగులోతు తిరుపతి నాయక్ పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ... తన నియామకానికి ఎంతగానో సహకరించి, ఆశీస్సులు అందించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ అన్న కి ప్రత్యేకంగా శతకోటి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు సూచనల మేరకు, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా, గిరిజన తండాలు మరియు గూడేలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్యం ముందుండి పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని చెప్పారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతలను సర్ధకతతో నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం

తెలంగాణ మంజీరారాయికల్ అక్టోబర్ 4:

క్రీడలు విద్యార్థులు, యువతలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పలువురు వక్తలు అన్నారు. రాయికల్‌లో నిర్వహించిన లోకల్ టోర్నీ సీజన్--6 క్రికెట్ పోటీల ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్కంఠభరితంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు.

క్రీడల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వం అలవడుతుందని పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్థానికంగా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నీల నిర్వహణ ఎంతో ఉపయోగకరమని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం, ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన టైగర్ 11 జట్టుకు ప్రథమ బహుమతిగా రూ.20 వేల నగదు అందజేశారు. ఈ నగదు బహుమతిని ప్రగతి హైస్కూల్ కరస్పాండెంట్ బాలె శేఖర్ అందించారు. రన్నరప్‌గా నిలిచిన హరీష్ మాస్టర్ జట్టుకు రూ.10 వేల నగదు బహుమతిని 9వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి నాగరాజు అందజేశారు. టోర్నీలో విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, మెమెంటోలను విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి స్పాన్సర్ చేసి అందజేశారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సాదే భీమ్ రెడ్డి, బత్తిని భూమయ్య, బాలె నిఖిల్ కుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రవీందర్ రావు

తెలంగాణ మంజీరా రాయికల్ అక్టోబర్ 4:

రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ 4వ పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా కొండపల్లి రవీందర్ రావు, వైస్ చైర్మన్‌గా గుజ్జుల మోహన్ రెడ్డి నియమితులయ్యారు. వీరివురితో పాటు మరో 16 మందిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. నూతన పాలకవర్గం పదవీకాలం రెండేళ్లపాటు కొనసాగనుంది. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి.